ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

బుధవారం,
ఆగస్టు 20, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

## ఇండియా కూటమి అభ్యర్థిగా ఎంపిక

- విపక్ష పార్టీల ఏకగ్రీవ నిర్ణయాన్ని ప్రకటించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే
- ఈ ఎన్నిక 'సైద్ధాంతిక యుద్ధం' అంటూ అభివర్ణన ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయమని వ్యాఖ్య
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ పడనున్న సుప్రీం మాజీ జస్టిస్
- నేడు నామినేషన్లు దాఖలు చేయనున్న అభ్యర్థులు... సెప్టెంబర్ 9న ఎన్నికలు
- వ్యవసాయ కుటుంబంలో జన్మించి న్యాయ కోవిదుడిగా ఎదిగిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం ఆయన స్వగ్రామం





న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అనూహ్య నిర్ణయం తీసుకుంది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బూచిరెడ్డి సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ఇండియా కూటమి నేతలతో కలిసి ఈ మేరకు ప్రకటన చేశారు. దేశంలో రెండో అత్యున్నత పదవికి జరగనున్న ఈ ఎన్నికలను 'సైద్ధాంతిక యుద్ధం'గా ఖర్గే

(మిగతా 2వ పేజీలో)

# రాజ్యాంగ పరిరక్షకులు, వ్యతిరేకుల మధ్య ఎన్నిక

- తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలన్నీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి
- సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి .. ఆత్మప్రబోధనానుసారం ఓటేయాలని పిలుపు
- పీవీ నరసింహారావు తరువాత తెలంగాణ వ్యక్తికి మరో ఉన్నత హోదా అని వెల్లడి



హైదరాబాద్: ఉప రాష్ట్రపతి ఎన్నికను రాజ్యాంగ పరిరక్షకులకు, రాజ్యాంగ వ్యతిరేకులకు మధ్య జరుగుతున్న ఎన్నికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలనుకుంటున్న వారికి, ఏ పార్టీతో సంబంధం లేకుండా రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిన తెలంగాణ రైతు బిడ్డ, న్యాయ కోవిదుడు జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలన్నీ సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు. ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజలు ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవ ప్రతిష్టలను పెంచిందన్నారు. ఎన్నికల కమిషన్‌ను కూడా దుర్వినియోగం చేసి, బతికున్న ఓటర్లను చనిపోయినట్లు, లేని ఓటర్లను ఉన్నవారిగా చూపిస్తూ.. ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్న ఎన్డీయే ఒక పక్కన, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని

(మిగతా 2వ పేజీలో)



# పీసీ ఘోష్ నివేదిక నిలిపేయండి

## కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ఏకపక్షం, చట్టవిరుద్ధం

- బీఆర్ఎస్ సర్కార్‌ను ముద్దాయిగా చూపే ప్రయత్నం
- నివేదిక కాపీ మాకివ్వమంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు
- ఆ కమిషన్‌కు విచారణార్హత లేదు.. నివేదికను కొట్టివేయాలి
- మాకు నోటీసులివ్వకుండా ఆదేశాలు జారీ చేయండి
- వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన మాజీ సీఎం, మాజీ మంత్రి
- నేడో రేపో సింగిల్ జడ్జి విచారణ చేపట్టే చాన్స్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ నివేదికను నిలిపివేయాలని కోరు తూ బీఆర్ఎస్ అధినేత కే సీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. నివేదిక నేపథ్యంలో తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోకుండా, అమలు చేయకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కోరు తూ కేసీఆర్‌తో పాటు మాజీమంత్రి హరీశ్‌రావు మంగళ వారం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం%-%1952 ప్రకారం ప్రభుత్వం తమకు నోటీసులు జారీ చేయకుండా ఆదేశాలివ్వాలని ఉన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు విచారణార్హత లేదని, నివేదికను కొట్టివేయాలని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ కార్యదర్శి, కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ ఘోష్‌ను ప్రతివాదులుగా చేర్చారు.

**కాపీ ఇవ్వకుండా పదేపదే ఆరోపణలు**

'నివేదిక కాపీని మాకు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 8న లేఖ రాసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. నివేదిక మా పరువుకు నష్టం కలిగించేలా ఉందని ఈ నెల 4న మీడియా సమావేశంలో మంత్రి వెల్లడించిన విషయాల ద్వారా

(మిగతా 2వ పేజీలో)



## విద్యుదాఘాతంతో నలుగురి మృతి

- పాతబస్తీలో వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా ఇద్దరు..
- అంబర్‌పేటలో గణేశ్ మండపం ఏర్పాటు చేస్తుండగా ఒకరు..
- కామారెడ్డి జిల్లాలో విగ్రహాన్ని తరలిస్తుండగా మరొకరు..



## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లు తొలగించండి

అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

## ఎన్డిఏ అభ్యర్థికి సపోర్ట్ చేయండి..

ప్రతిపక్షాలకు ప్రధాని విజ్ఞప్తి



# మార్వాడీల నుంచి నేర్చుకోవాల్సిన బిజినెస్ పాఠాలు ఇవే..

## ఇలా బిజినెస్ చేస్తే సక్సెస్ సులభంగా దక్కుతుంది

....తిరుమల శంకర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 19 : మార్వాడి కమ్యూనిటీకి చెందినవారు వాణిజ్య రంగంలో రాణించడం వెనక అనేక కారణాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా వీరిలో వ్యాపారం అనేది అనువంశికంగా ఒక తరం నుంచి మరో తరానికి సంక్రమించడం వల్ల వీరికి వ్యాపార రంగంలో మెలకువలు సులభంగా తెలుసుకునే అవకాశం లభిస్తుంది. . ఇది కూడా మీరు వ్యాపార రంగంలో విజయం సాధించడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు ఆర్థికంగా క్రమశిక్షణగా ఉండటం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో ఒక కమ్యూనిటీని బేస్ చేసుకుని ఉద్యమం ప్రారంభం అయింది. దీనికి కారణాలు ఏమైనాప్పటికీ రోజు రోజుకి ఈ ఉద్యమం పెరుగుతోంది. అయితే ఈ నేపథ్యంలో ఎవరి వాదన ఎలా ఉన్నప్పటికీ, కొన్ని విషయాలను మాత్రం దీని పూర్వపరాలను మాత్రం పరిశీలించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రస్తుత వివాదంలో కేంద్ర బిందువు అయినటువంటి మార్వాడి కమ్యూనిటీ వ్యాపార రంగంలో ఎందుకు అంతలా రాణిస్తోంది. దీని వెనుక ఉన్నటువంటి సక్సెస్ సీక్రెట్ ఏంటి. ఇలాంటి విషయాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం. రాజస్థాన్లోని మేవార్ ప్రాంతానికి చెందిన మూలాలు కలిగిన ప్రజలను మార్వాడి అని పిలుస్తుంటారు. నిజానికి మార్వాడి అనేది ఒక కులం కాదు, ఇతర హిందూ సమాజం తరహాలోనే ఇందులో అనేక రకాల కులాలు ఉన్నాయి. మార్వాడి అనేది ఒక ప్రాంతానికి సంబంధించినటువంటి అస్తిత్వానికి చిహ్నంగా చెప్పవచ్చు. దీనికి సంబంధించినటువంటి భాష కూడా ప్రత్యేకంగా ఉంటుంది. దీనిని మార్వాడి భాష అని పిలుస్తారు. సాధారణంగా మార్వాడి సమూహంలో అన్ని రకాల కులాల వారు ఉంటారు. దీనికి తోడు ఇతర మతాల్లో సైతం మార్వాడి కమ్యూనిటీకి చెందిన వారు ఉండటం గమనించవచ్చు. అయితే వీరిలో ఎక్కువ శాతం వ్యాపార రంగాల్లో విస్తరించడానికి ప్రధాన కారణం రాజస్థాన్లోని తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ ప్రాంతానికి చెందిన వాళ్లు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం సహజం అని చెప్పవచ్చు. అలా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినప్పుడు వారి జీవన భృతి కోసం వ్యాపారం చేయడం అనేది గమనించవచ్చు. తరతరాలుగా వ్యాపార వృత్తిలో ఉన్న నేపథ్యంలో వీరిలో ఆ వ్యాపారం మెలకువలు అనేది వారసత్వంగా సంక్రమిస్తుంటాయి. ఇదే మార్వాడీలకు ఒక సక్సెస్ సీక్రెట్ అని చెప్పవచ్చు. సాధారణంగా ఇతర కులాలకు లేదా



సమూహాలకు ఎక్కువగా వ్యవసాయ ఆధారిత సంస్కృతి ఉంటుంది. ఆయా కులాలకు చెందిన వారు ఎక్కువగా వ్యవసాయ ఆధారిత పనుల్లో నిమగ్నమై ఉంటారు. దీనికి ప్రధాన కారణం ఆయా ప్రాంతాల్లో భూములు వ్యవసాయానికి యోగ్యంగా ఉండటమే కారణమని చెప్పవచ్చు. ఉదాహరణకు తెలుగు రాష్ట్రాల్లోని మెజారిటీ కులాలన్నీ కూడా వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు చెందినవే కావడం గమనించవచ్చు. దీనికి ప్రధాన కారణం తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయం పెద్ద ఎత్తున జరగడమే అని చెప్పవచ్చు. మార్వాడి కమ్యూనిటీకి చెందినవారు వాణిజ్య రంగంలో రాణించడం వెనక అనేక కారణాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా వీరిలో వ్యాపారం అనేది అనువంశికంగా ఒక తరం నుంచి మరో తరానికి సంక్రమించడం వల్ల వీరికి వ్యాపార రంగంలో మెలకువలు సులభంగా తెలుసుకునే అవకాశం లభిస్తుంది. . ఇది కూడా మీరు వ్యాపార రంగంలో విజయం సాధించడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు ఆర్థికంగా క్రమశిక్షణగా ఉండటం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ఈ కారణాల అన్నింటి వల్ల మార్వాడి కమ్యూనిటీ దేశంలోనే కాదు విదేశాల్లో సైతం ఒక సక్సెస్ఫుల్ బిజినెస్ ఆంత్రప్రెన్యూర్స్ ను అందించడంలో సఫలం అయిందని చెప్పవచ్చు. ముఖ్యంగా వీరి నుంచి నేర్చుకోవాల్సిన అత్యంత కీలకమైన పాఠం ఏదైనా ఉందంటే అది ఆర్థిక క్రమశిక్షణ అని చెప్పవచ్చు. అలాగే మార్కెట్ ను గమనించి దానికి తగ్గట్టుగా వ్యాపారాన్ని చేయడం కూడా ఒక ప్రత్యేకమైన మెళకువగా చెప్పవచ్చు.

# దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో విశిష్ట ఘట్టం

## 5 కీలక విభాగాలకు ఉన్నతాధికారులుగా మహిళలే

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19 ..... దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో తొలిసారిగా మహిళా అధికారుల నేతృత్వంలో ఐదు కీలక విభాగాలు . కమర్షియల్, ఆపరేటింగ్, ఫైనాన్స్, సెక్యూరిటీ మరియు మెడికల్ విభాగాలను మహిళా అధికారులు నేతృత్వం వహిస్తున్నారు.దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో విశిష్టమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఈ జోన్‌లోని అత్యంత కీలకమైన ఐదు ప్రధాన విభాగాలైన వాణిజ్య, ఆపరేటింగ్, ఆర్థిక, భద్రతా, వైద్య శాఖలు ప్రస్తుతం అర్హత కలిగిన మహిళా ఉన్నతాధికారుల నేతృత్వంలో పరిపాలన కొనసాగుతున్నాయి. ఇవన్నీ అత్యంత సంక్లిష్టతతో కూడిన, వ్యూహాత్మక నిర్ణయాలతో నడిచే విభాగాలుగా పేరుగాంచినవే. ప్రస్తుతం ఈ విభాగాలకు బాధ్యతలు చేపట్టిన మహిళా అధికారులు వీరే: ఆపరేటింగ్ శాఖకు కె. పద్మజ (ఐ ఆర్ టి ఎస్ ) ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ గా వ్యవహరిస్తున్న ఆమె, రైళ్ల రాకపోకలు , షెడ్యూలింగ్, ట్రాఫిక్ నిర్వహణ తదితర కీలక కార్యకలాపాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్తున్నారు. భద్రతా విభాగానికి అరోమా సింగ్ ఠాకూర్( ఐ ఆర్ పి ఎఫ్ ఎస్ )ఇన్స్పెక్టర్ జనరల్ –కం –ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమీషనర్ ( ఐ జి –కం– పి సి ఎస్ సి ) )గా విధులు నిర్వహిస్తున్న ఆమె, రైల్వే ఆస్తి, ప్రయాణికుల భద్రతకు దీటుగా నిలుస్తున్నారు. ఆర్థిక విభాగానికి టి. హేమ సునీతలి ( ఐ ఆర్ ఏ ఎస్ ) ప్రిన్సిపాల్ ఫైనాన్షియల్ అడ్వైసర్ గా బాధ్యతలు చేపట్టిన ఆమె, జోన్ ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నడిపిస్తూ, వృద్ధికి తోడ్పడుతున్నారు. వాణిజ్య విభాగానికి ఇటీ పాండేలిబి (ఐ ఆర్ టి ఎస్ ) ప్రిన్సిపాల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ గా పనిచేస్తున్న ఆమె, ప్రయాణికులు%–%సరుకుల రవాణా విభాగాల్లో ఆదాయ వృద్ధికి దోహదపడుతున్నారు. వైద్య విభాగానికి డా. నిర్మల నరసింహన్ ( ఐ ఆర్ హెచ్ ఎస్ ) ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ గా ఉన్న ఆమె, ఉద్యోగులు, వారి కుటుంబాల ఆరోగ్యం కోసం సేవలందిస్తూ, అత్యాధునిక వైద్య వసతులను అందుబాటులోకి తెచ్చారు. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో మొట్టమొదటి సారిగా, వాణిజ్య, ఆపరేటింగ్, ఆర్థిక, భద్రతా మరియు వైద్య విభాగాలను మహిళా అధికారులు నేతృత్వం వహించడం గర్వకారణం ఈ ఐదు కీలక విభాగాలన్నీ అత్యంత సంక్లిష్టతతో పాటు పేరుగాంచినవే. ఈ విభాగాలకు ప్రస్తుతానికి అర్హత కలిగిన మహిళా అధికారి ప్రతిభను ఆధారంగా చేసుకుని బాధ్యతలు అప్పగించడమంటే, రైల్వే వ్యవస్థలో మహిళల పాత్ర ఎంత పటిష్టంగా మారిందని చెప్పడానికి ఇదే తార్కాణం . ఆపరేటింగ్ విభాగానికి పగ్గాలు పట్టిన కె. పద్మజలి ( ఐ ఆర్ టి ఎస్ )1991 బ్యాచ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి అయిన కె. పద్మజ, 2025 జనవరిలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (పి సి ఓ ఎం ), బాధ్యతలు స్వీకరించారు. రైళ్ల రాకపోకలు , షెడ్యూలింగ్, ట్రాఫిక్ నిర్వహణ, ఇతర విభాగాలతో సమన్వయం, రోల్లింగ్ స్టాక్ నిర్వహణ వంటి కీలక బాధ్యతలు ఆమె అధ్వర్యంలో సాగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2025%–%26) జూలై వరకు దక్షిణ మధ్య రైల్వే రూ.4,601 కోట్ల ఆదాయంతో 49 మిలియన్ టన్నుల లోడింగ్ సాధించింది. పండుగ కాలంలో 1,117 ప్రత్యేక రైళ్లు నడిపి ప్రయాణికుల అవసరాలను ఆమె తీర్చారు.వాణిజ్య విభాగానికి నాయకత్వం వహిస్తున్న శ్రీమతి ఇటీ పాండే ( ఐ ఆర్ టి ఎస్ )1998 బ్యాచ్ అధికారి అయిన ఇటీ పాండే, ఈ నెల 2వ తేదీన ప్రిన్సిపాల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టారు. టికెట్ అమ్మకాలు, రిజర్వేషన్, స్టేషన్ నిర్వహణ, ఫ్రెయిట్ సేవలు, మార్కెటింగ్, ఆదాయ వనరుల పెంపు వంటి అనేక అంశాల్లో ఆమె నేతృత్వం ఉన్నత స్థాయిలో కొనసాగుతోంది. ఆమె "రైల్ మంత్రి రాజభాష రజత్ పథక్ " (2025), మంత్రిత్వ శాఖ



అవార్డు (2007), జీఎం అవార్డులు (రెండు సార్లు), విమెన్ ఏచివెర్స్ అవార్డు (2016) లాంటి అనేక పురస్కారాలు పొందారు. "రైడింగ్ ది ఫ్రైట్ ట్రైన్ " అనే పుస్తక రచయిత్రిగా కూడా ఆమె నిలిచారు. అంతర్జాతీయ స్థాయిలో కామ్ రోడ్స్ మారథాన్ (88 కిమీ) ను పూర్తి చేసిన ఏకైక మహిళా సివిల్ సర్వెంట్‌గానూ గుర్తింపు పొందారు.భద్రతా విభాగం బాధ్యతలు చేపట్టిన అరోమా సింగ్ ఠాకూర్‌లి ( ఐ ఆర్ పి ఎఫ్ ఎస్ )1993 బ్యాచ్ (ఐ ఆర్ పి ఎఫ్ ఎస్ ) అధికారి అయిన అరోమా సింగ్ ఠాకూర్, జూలై 2023లో దక్షిణ మధ్య రైల్వే కు ఐ జి –కం –ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. రైల్వే ఆస్తి, ప్రయాణికుల భద్రత, నేరాల నివారణ, అపఘాతాల సమయంలో స్పందన వంటి కీలక బాధ్యతలను నెరవేర్చుతున్నారు. ఆమె నేతృత్వంలో "ఆపరేషన్ యాత్రి సురక్ష", "ఆపరేషన్ అమానత్", "ఆపరేషన్ నన్హే ఫరిశ్తే", "ఆపరేషన్ సతర్క్" వంటి ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయి. మహిళల భద్రతకు "వుమన్ శక్తి టీములు", "మెరి సాహిలీ", "ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు" ప్రారంభించారు.వైద్య విభాగంలో మార్గనిర్దేశకురాలు డా. నిర్మల నరసింహన్‌లి ( ఐ ఆర్ హెచ్ ఎస్ )1989 బ్యాచ్ ఐ ఆర్ హెచ్ ఎస్ అధికారి అయిన డా. నిర్మల నరసింహన్, డిసెంబర్ 2024లో ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 8 ప్రధాన ఆసుపత్రులు, 40 హెల్త్ యూనిట్లు ఉన్నాయి. లాలగూడలోని 380 పడకల కేంద్ర రైల్వే ఆసుపత్రిలో 64 స్లైస్ సి టి స్కానర్, కార్డియాక్ కాథ్ ల్యాబ్ వంటి ఆధునిక వసతులు ఏర్పాటు చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబాల ఆరోగ్యం, శుభ్రత, ప్రమాదాల సమయంలో వైద్య సహాయం అందించడంలో ఆమె కీలకపాత్ర పోషిస్తున్నారు.ఆర్థిక విభాగానికి హేమ సునీత ( ఐ ఆర్ ఏ ఎస్ ) నాయకత్వం 1993 బ్యాచ్ ఐ ఆర్ ఎస్ ఎస్ అధికారి అయిన హేమ సునీత, ఏప్రిల్ 2025లో ప్రిన్సిపాల్ ఫైనాన్షియల్ అడ్వైసర్ గా బాధ్యతలు స్వీకరించారు. లండన్, పారిస్, మలేషియా, సింగపూర్ లలో అంతర్జాతీయ ఆర్థిక శిక్షణ పొందిన ఆమె, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్, ఇంటర్నేషనల్ టాక్స్, అక్రూవల్ అకౌంటింగ్ లలో ప్రావీణ్యం కలిగి ఉన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరం జూలై వరకు దక్షిణ మధ్య రైల్వే ఆదాయం రూ. 8,081 కోట్లకు చేరింది . గత ఏడాది ఇదే కాలానికి రూ. 7,813 కోట్లతో పోలిస్తే 3% వృద్ధిని నమోదు చేసింది.మహిళా అధికారుల ప్రతిభకు అభినందనల వెల్లువ...ఈ అరుదైన సందర్భాన్ని పురస్కరించుకొని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ "మహిళా అధికారుల ఈ విశేష నాయకత్వం దక్షిణ మధ్య రైల్వే అభివృద్ధిలో కీలక మలుపు. మహిళల సామర్థ్యానికి ఇదొక దార్కాణం . ఈ పురోగతిని చూసి మరెన్నో మహిళలు ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆశిస్తున్నాం" అని అన్నారు.

# గోదావరి ఉగ్రరూపం!

సింగూరు ప్రాజెక్టుకి 37,499 క్యూసెక్కుల వరద వస్తుండగా, 19.39 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 43,1501 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న నిజాంసాగర్ గరిష్ట సామర్థ్యం 17.8 టీఎంసీలు కాగా, 80వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 17.8 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 88వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీరామ్‌సాగర్ నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, 2.75 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 72.99 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 39 గేట్లను పైకెత్తి 3.75 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఎల్లంపల్లి నిల్వ సామర్థ్యం 20.18 టీఎంసీలు కాగా 3.74లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో 16.06 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 3.74 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన సుందిళ్ల బరాజ్‌కి 2.63 లక్షలు, అన్నారం బరాజ్‌కి 1.21 లక్షలు, మేడిగడ్డ బరాజ్‌కి 6.65 లక్షల క్యూసెక్కులతోపాటు సమ్మక్కబరాజ్‌కి 7.65 లక్షలు, సీతమ్మసాగర్ బరాజ్‌కి 6.27 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, వచ్చి న వరదను వచ్చి నట్టు కిందికి విడుదల చేస్తున్నారు.

### కాళేశ్వరం లింక్-1, 2 ద్వారా పంపింగ్ షురూ

మిడ్‌మానేరు జలాశయం నుంచి అన్నపూర్ణ పంప్‌హౌజ్ ద్వారా గోదావరి జలాల తరలింపునకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు లింక్–2లో భాగమైన నంది పంప్‌హౌజ్‌లోని ఒక పంప్ ద్వారా 3150 క్యూసెక్కులను మేడారం రిజర్వాయర్‌లోకి వేసి అక్కడి నుంచి గ్రావిటీ కాల్వ ద్వారా రామడుగు రిజర్వాయర్‌కు తరలిస్తున్నారు. రామడుగు నుంచి 3150 క్యూసెక్కులను గాయత్రి పంప్‌హౌజ్‌లోని ఒక పంప్ ద్వారా మిడ్‌మానేరు రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తున్నారు.

శ్రీరామ్‌సాగర్ నుంచి ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ద్వారా గ్రావిటీతో మరో 12,600 క్యూసెక్కులు మిడ్‌మానేరులోకి వచ్చి చేరుతుండడంతో జలాశయంలో నిల్వలు 13.78 టీఎంసీలకు చేరాయి. దీంతో మిడ్‌మానేరు నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు లింక్%–%4లో భాగమైన అన్నపూర్ణ పంప్‌హౌజ్‌లోని ఒక పంపు ద్వారా 3200 క్యూసెక్కులను అనంతగిరి రిజర్వాయర్‌లోకి వేస్తుండటంతో రిజర్వాయర్‌లో నిల్వలు 3.5 టీఎంసీలకు గాను 1.06 టీఎంసీలకు చేరాయి. మిడ్‌మానేరు నిల్వ సామర్థ్యం 27.5 టీఎంసీలు కాగా నిల్వలు 25.77 టీఎంసీలకు చేరితే 4 పంపులను ఆన్‌చేసి రోజుకు కనీసం ఒక టీఎంసీ జలాలను తరలించుకునే అవకాశం కలగనుంది. రంగనాయకసాగర్ నుంచి రెండు పంపుల ద్వారా 2534 క్యూసెక్కుల నీళ్లను మల్లన్నసాగర్‌లోకి ఎత్తిపోస్తుండటంతో రిజర్వాయర్‌లో నిల్వలు 50 టీఎంసీలకు గాను 10.38 టీఎంసీలకు చేరాయి.

### శ్రీశైలం, సాగర్‌లో ఇలా..

దోమలపెంట/నాగార్జునసాగర్: కృష్ణాపరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఎగువన గల శ్రీశైలం జలాశయానికి 3,61,654 క్యూబిుసెక్కుల వరద వచ్చి చేరుతుండగా.. దిగువకు స్పిల్‌వే మీదుగా 3,44,750 క్యూసెక్కులు, కుడి, ఎడమ విద్యుదుత్పాదన కేంద్రాల ద్వారా 65,436 క్యూసెక్కులు మొత్తం సాగర్ జలాబుశయంలోకి 4,10,186 క్యూసెక్కులు విడుదల చేస్తున్నాబురు. సాగర్‌నుంచి 3,94,573 క్యూసెక్కులు వదులుతున్నారు.



## పర్యావరణం పై ప్రజల్లో అవగాహన పెంచాలి.!
## గణపతి మట్టి ప్రతిమలను నెలకొల్పేలా చేయాలి.!

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ రూపొందించిన (భక్త అనుగ్రహ విగ్రహం) పుస్తకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ప్రకృతి పరిరక్షణకై నడుంబిగించాలి అన్నారు. మట్టి గణపతి ప్రతిమలను నెలకొల్పి ,భక్తిశ్రద్ధలతో ఈ వినాయక చవితి జరుపుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను నెలకొల్పాలని ప్రజల్లో అవగాహన యువతలో చైతన్యం తీసుకురావాలని తెలిపారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్నారు




## పర్యావరణ పరిరక్షణకై
## నగర యువత మట్టి వినాయకులను నెలకొల్పాలి

### భక్త అనుగ్రహ విగ్రహం
### పుస్తక ఆవిష్కరణలో వనస్థలిపురం సిఐ మహేష్ గౌడ్

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ రూపొందించిన "భక్త అనుగ్రహ విగ్రహం" పుస్తకాలను ఆవిష్కరించిన వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ( సిఐ) మహేష్ గౌడ్ ఈ పుస్తక ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని యువత, యువజన సంఘాలు పర్యావరణ కోసం పాటుపడాలని, రాబోయే వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలను పెట్టి పూజించేలాగా తమ వంతు బాధ్యతగా తీసుకొని గణేష్ మండపాలు ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బద్దుల మల్లేష్ యాదవ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్ భక్త అనుగ్రహ విగ్రహం పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్నారు

## ఆర్టీసీ లో పని భారం పెరుగలేదని మేనేజ్మెంట్ ఇచ్చిన స్టేట్మెంట్లో వాస్తవం లేదు

### ::: ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19 ....ఆర్టీసీలో పని భారం పెరగలేదని మేనేజ్మెంట్ ఇచ్చినటువంటి స్టేట్మెంట్లో నిజం లేదని తెలియజేస్తున్నట్లు ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు నగరంలో మాట్లాడుతూ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నగరాల్లో 10:00 డిస్టిక్ లో 12 16 గంటలు డ్యూటీలు చేస్తున్నారు ఇది వాస్తవం అన్నారు. మేనేజ్మెంట్ తప్పించుకోవడానికి పత్రికా ప్రకటనలు చేయడం సరైనది కాదన్నారు.వాస్తవంగా కార్మికులు డ్యూటీ ఎక్కినప్పటి నుంచి డిపోకు వచ్చేంతవరకు ఏ టైం అయితదో తెలియదన్నారు. అలాంటిది బస్సు బ్రేక్ డౌన్ అయిన ఏ టైం అయినా పూర్తి డ్యూటీ చేయాల్సిందిగా ఆదేశిస్తుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ జామ్ అయినప్పటికీ పూర్తిగా డ్యూటీ చేయాలని ఆదేశిస్తుంటారని పేర్కొన్నారు. బస్సు లేక రెండు గంటల ఆలస్యంగా ఇచ్చిన రిపేర్ చేసి ఇచ్చేంతవరకు డిపోలో ఉండాల్సిన పరిస్థితి అన్నారు. తర్వాత ఎంత లేట్ అయినా పర్వాలేదు పూర్తి డ్యూటీ చేయాలని ఆదేశిస్తుంటారని వాపోయారు. ఇలాంటి ఎన్నో సమస్యల మీద ఇబ్బందులు పడుతూ డ్యూటీలు చేస్తున్నటువంటి సోదరీ సోదరీమణులు ఇంటికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతుంటారన్నారు. ఇంతకు ముందుకు ఇలాంటి ఎన్నో స్టేట్మెంట్లు పేపర్ కు రావడం జరిగిందని,అయినా కూడా మేనేజ్మెంట్ పట్టించుకోదన్నారు. అంతేకాదు లీవులు ఒక నెలకి రెండు లీవులు కూడా ఇవ్వకుండా డబల్ డ్యూటీలు చేసే తప్ప స్పెషలాఫీలు క్యాన్సల్ చేసి వీక్లీ ఆఫ్ లు క్యాన్సల్ చేసే తప్ప లీవ్ లు ఇచ్చే పరిస్థితి ఆర్టీసీలో లేదన్నారు. ఎన్నిసార్లు మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎవరు కూడా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అంతేకాదు ఆర్టీసీలో ఛాలెంజ్ పేరుతో డీఎంల సిఐ ల ఒత్తిడి తట్టుకోలేక కార్మికులు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. వాటిని కూడా మేనేజ్మెంట్ కాదని చెప్పడం ఇది విడ్డూరంగా ఉందన్నారు. ఆర్టీసీలో కార్మికులు గొడ్డు చాకిరి చేస్తున్నప్పటికీ వారికి కనకరించకపోవడం చాలా దారుణమైన పరిస్థితి అన్నారు. ఆర్టీసీలో 16,000 మంది రిటర్మెంట్ అయితే ఇప్పటివరకు రిక్రూట్మెంట్ లేకపోవడం పని భారం పెరుగుతుందా తగ్గుతుందా అనే విషయాన్ని గమనించాలని ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జీవీకే యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ పేర్కొన్నారు.

## ఎన్డిఏ అభ్యర్థికి సపోర్ట్ చేయండి..
## ప్రతిపక్షలకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి పవికి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశాక.. ఆ పదవిలో ఎవరు భర్తీ చేస్తారన విషయంలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఎన్డిఎ.. మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేస్తున్న సిపి రాధాకృష్ణన్‌ను తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది. అయితే తాజాగా ప్రధాని మోదీ రాధాకృష్ణను ఉప రాష్ట్రపతిగా చేసేందుకు ప్రతిపక్షాలు మద్ధతు ఇవ్వాలని కోరారు. ఎన్నిక లేకుండా ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు అన్ని ప్రతిపక్షపార్టీలు సహకరించాలని మోదీ కోరికనట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డిఎ ఎంపిల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను మోదీ ఎంపిలకు పరిచయం చేశారు. ఆనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రలు సన్మానించారు.

## ఈ నెల 25 న శేరిలింగంపల్లికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక..

**- వికలాంగులకు, వితంతు వులకు, వృద్ధులకు, చేయూత పని వారికి అందరికి ఫించన్లు పెంచాలని ప్రధాన డిమాండ్..**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :సెప్టెంబర్ 09 హైదరాబాద్ పేరెడ్ గ్రౌండ్ లో జరిగే వికలాంగులు, వృద్ధులు,వితంతువుల లక్షలాది మంది తో జరిగే మహాగర్జన భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నియోజక వర్గాల వారీగా జరిగే సన్నాహక సదస్సులను విజయ వంతం చేయాలని ఈ నెల 25న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వికలాంగులు,వృద్ధులు, వితంతువులు సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నామని ఈ కార్యక్ర మం లో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని శేరిలింగంపల్లి ఇంచార్జి శ్యామ్లెట్ గణేష్ మాదిగ పిలుపు నివ్వడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న పెన్షన్ దారులు, పెన్షన్ రాని వారు అందరూ కలిసి పెద్ద ఎత్తున తరలి రావాలి అని శేరిలింగంపల్లి ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ శ్యామ్లెట్ గణేష్ మాదిగ ఈ సందర్భంగా తెలిపారు.




## శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నాడు అల్విన్ క్రాస్ రోడ్స్ అతిధి బ్యాంకేట్ హాల్ లో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. 24వ తేదీ మీటింగ్ కోసం స్ట్రాటజీ ప్లానింగ్,నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలపరచాలని మరింత పెంపొందించే చర్చలు, ప్రధాన మీటింగ్ కు సిద్ధపడే విధంగా చేయడం జరిగింది. "ఈ సమావేశం విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు .నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, పురుషోత్తం యాదవ్,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, కే.ఎన్. రాములు, గోపరాజు శ్రీనివాస్ రావు, వసంత్, శ్రీకాంత్, రోజా, వెంకట్, బాబు మియా, రవీందర్ యాదవ్, ఎర్రబెల్లి సతీష్ రావు, కిరణ్ యాదవ్, అల్లావుద్దీన్, సంతోష్ 106 డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి క్రుషి చేస్తాం - మక్తా గ్రామస్తులు....

మియాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ గ్రామ శివారులో గల మిదికుంట చెరువు కట్ట మైసమ్మ ఆలయాన్నీ అభివృద్ధి చేస్తామని మక్త గ్రామస్థులు తెలిపారు. మంగళవారం రోజు గ్రామస్థులందరూ కలిసి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. త్వరలో ఆలయ అభివ్రుద్ధి కమిటీనీ ఏర్పాటు చేసి, కమిటీ ద్వారా సమష్టి నిర్ణయాలు తీసుకొని మన సంస్కృతి, సంప్రదాయ పండుగలు నిర్వహిస్తూ, భక్తులకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.




## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మాధగోని వెంకటేశం గౌడ్ (తేజ)

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రపంచఫోటోగ్రఫీదినోత్స ఆగస్టు 19, 2025 ఐ అండ్ పి ఆర్ తెలంగాణ ప్రభుత్వము మంగళవారం రోజు హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఐ అండ్ పి ఆర్ తెలంగాణ ప్రభుత్వము సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ -2025 రాష్ట్రస్థాయి కాంపిటేషన్ లో 744 ఫోటోలు పోటీ పడగా మాధగోని వెంకటేశం గౌడ్ (తేజ) తీసినటువంటి ఫోటో అవార్డులు అందజేశారు, చేయూత పెన్షన్ పథకం కేటగిరీలో 5,000/వేల రూపాయలు నగదు అవార్డు ను అందుకున్నారు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన మదగోని వెంకటేశంగౌడ్(తేజ) తెలంగాణ రెవెన్యూ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, కె రామకృష్ణారావు, ఐ.ఎ.ఎస్. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం అధ్యక్షత సిహెచ్. ప్రియాంక, ఐఎఎస్ స్పెషల్ కమిషనర్, ఐ అండ్ పిఆర్ డిపార్ట్మెంట్, తెలంగాణ ప్రభుత్వం అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు నిర్మాణానికి మోక్షమెప్పుడో...?

**- వర్షం పడిందంటే కుర్మిద సిసి (మల్లారెడ్డి గండి) దాటుడు కష్టమే**

**- భారీ వర్షాలతో ఆ ఆరు గ్రామాలకు రాకపోకలు బంద్**

**- కన్నెత్తి చూడని అధికారులు, ప్రజాప్రతినిధులు**



కల్వకుర్తి,ఆగస్టు19 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలోని మార్చాలా, కుర్మిద్ద మరియు ఇతర గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిందేనని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.వర్షాలు ఆడితే చాలు కుర్మిద్ద దగ్గర మల్లారెడ్డి గండిలో నీటి ప్రవాహం ఎక్కువై వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు కలుగుతున్నాయి. కల్వకుర్తి మండలంలోని మార్చాలా, కుర్మిద్ద,మీదగా జీడిపల్లి,మందారం, ఐతోల్,మల్లాపురం ,వెంకటాపూర్,తోటపల్లి వెళ్లాలంటే వాహనదారులు భయం భయంగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెలసిందే ఆ రోడ్డులో గుంతలుగా ఏర్పడడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ గుంతల్లో వర్షపునీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుర్మిద్ద రోడ్డు మరి దారుణంగా మారింది.ప్రతి నిత్యం నీరు నిల్వ ఉండడంతో కల్వకుర్తి కి పని నిమిత్తం ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.దీంతో వాహన దారులు ఆ రహదారిలో వెళ్లాలంటే హడలెత్తిపోతున్నారు. ఎక్కడ జారి పడతామో,ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు వస్తే ఆ రహదారిలో వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆ గ్రామస్థులు,వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..... అధికారులు స్పందించి రహదారిని బాగుచేయాలని వారు కోరుతున్నారు.ఈ రహదారి పై నుంచి దాదాపుగా 10 గ్రామాల వరకు వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. భారీ వర్షాల వల్ల మల్లారెడ్డి గండి నుంచి వాహనాలు ఇతర గ్రామాలకు వెళ్లలేక పోతున్నామని అంటున్నారు. వాహనాలు ఆ నీటి ప్రవాహంలో ఆగిపోయి వాహనాల ఇంజన్లు పాడవుతున్నాయి.దాదాపుగా రెండు మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలకు నీటి ప్రవాహం వల్ల వాహనాల ఇంజన్ లోకి నీరు చేరి రిపేర్ అవుతున్నాయని వెంటనే రోడ్డును మార్చాలా నుండి గుడియపల్లి వరకు రహదారి మొత్తంగా గుంతలు ఏర్పడి ఈ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నది ఈ రహదారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు పాలకులు మారినా కూడా ఈ రహదారి పరిస్థితి మాత్రం మారడం లేదు అనే విమర్శలు ప్రజల్లో వినిపిస్తునవి. నీటి ప్రవాహానికి తోడు కేఎల్ఐ కాలువ తెగిపోయి మల్లారెడ్డి గండి తాకడంతో నీళ్లు ఉధృత మరింత పెరిగింది. అధికారులు కళ్ళు తెరుచుకొని ఈ రహదారి పై వాహనదారులు సురక్షంగా వారి గ్రామాలకు వెళ్లేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## వైద్య ఆరోగ్యశాఖలోని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు బయోమెట్రిక్ అటెండెన్స్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ సంక్షేమం ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం అందజేసిన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు యూనియన్ నాయకులు**



ఎల్బీనగర్ 19 ఆగస్టు: వైద్య ఆరోగ్యశాఖ లోని ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు అబాస్ బయోమెట్రిక్ అటెండెన్స్ నుండి మినహాయింపు కల్పించాలని కోరుతూ తెలంగాణ మెడికల్ ఎండ్ హెల్త్ ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ శాంతి కుమార్ గౌడ్ గంధం కోరారు. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని మెడికల్, హెల్త్ సంక్షేమం ప్రిన్సిపల్ సెక్రెటరీ కి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖలోని ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు గత కొంత కాలంగా ఉద్యోగ సమయ పాలన పాటిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంబంధిత అధికారుల మన్ననలు పొందామని గుర్తు చేశారు. ఉద్యోగుల అందరి తరపున తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ తరపున తమకు బయోమెట్రిక్ అటెండెన్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని అంబులెన్స్ డ్రైవర్లు, ఎలక్ట్రీషన్స్ ఒక్కరు మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు తమ పోస్టులను బట్టి నెలకు రూ.. 13400, 16,800 19800 రూపాయల జీతం మాత్రమే వస్తుందని, అట్టి జీతం కూడా 3 నుండి 4 నెలలకు ఒకసారి తమకు వస్తుందని ప్రిన్సిపల్ సెక్రటరీకి విన్నపించారు. అబాస్ అటెండెన్స్ యాప్ డౌన్లోడ్ చేసుకోవడానికి చాలా మందికి ఆండ్రాయిడ్ మొబైల్స్ ఫోన్స్ కొనుక్కునే స్తోమత లేదని, ఉన్న వారికి ఇంటర్నెట్ రీఛార్జి చేసుకునే స్తోమత లేదని వారు వివరించారు. వెంటనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యను తెలుసుకొని మానవతా దృక్పథంతో అబాస్ బయోమెట్రిక్ అటెండెన్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం గత 4 నెలలుగా జీతం రానప్పటికీ ఉద్యోగానికి మాత్రం తప్పకుండా హాజరవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం అందించిన వారిలో యూనియన్ అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ శాంతి కుమార్ గౌడ్ గంధం, గౌరవ అధ్యక్షులు రాంబాబు యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండి రఫీ ఉద్దీన్, ప్రధాన కార్యదర్శి బి. సుభాష్, కోశాధికారి నూకం బిక్షపతి, యూనియన్ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మదర్సా పై వెంటనే చర్యలు తీసుకోవాలి - శ్రీరాములు అందెల

**-సుల్తాన్ పూర్ గ్రామ హిందువులకు అండగా శ్రీరాములు అందెల**

**-ఏసిపి హామీతో ధర్నాను విరమించుకున్న కాషాయ దళం**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 19 ... మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా ను తొలగించాలని సుల్తాన్ పూర్ హిందువులకు అండగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు మంగళవారం ఉదయం స్థానిక హిందువులతో కలిసి ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గత సంవత్సర కాలంగా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కి కలెక్టర్ కి కమిషనర్ కి వినతి పత్రాలు అందజేసిన ఆ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని రోహింగ్యాలు మదర్సా లో నివసిస్తున్నారని స్థానికంగా ఉంటున్నటువంటి అనేకమంది హిందువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా స్థలానికి ఏసిపి జానకిరామ్ రెడ్డి చేరుకొని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాషాయ శ్రేణులు ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, వివిధ క్షేత్రాల నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయసమావేశం..




శేరిలింగంపల్లి వార్త మిర్రర్: మంగళ వారం అల్విన్ క్రాస్ రోడ్స్ అతిథి బ్యాంకేట్ హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం, పార్టీ బలపడి, పూర్వ వైభవం కోసం సూచనలు సలహాలు కార్యకర్తల, నాయకులు, సలహాలు, సూచనలు తెలుసుకోవడం జరిగింది. నియోజ కవర్గం భవిష్యత్తు కార్యాచరణ, పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు , పురుషోత్తం యాదవ్ , వాలా హరీష్ రావు, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్, ఎర్రబెల్లి సతీష్ రావు, మార బోయిన రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్, దీప్తి రాజు, వెల్లెంకి శ్రీనివాస్ గౌడ్, సిద్దయ్య గౌడ్, శేరిలింగంపల్లి అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## గ్రామీణ సమస్యలపై సిపిఎం అధ్యయనం



మిర్యాలగూడ, ఆగస్టు 19:-( వార్త మిర్రర్) సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, తక్కెళ్ళపాడు, తడకమళ్ళ గ్రామాలలో సమస్యల అధ్యయన యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, తక్కెల్లపాడు, తడకమళ్ళ కు వెళ్లే దారిలో ముల్కలకాల్వ మేజర్ పై ఉన్న కల్వర్ట్ కూలిపోయి ప్రమాదకరంగా ఉన్నదని గుర్తించారు. అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన కల్వర్ట్ నిర్మించి సమస్యను పరిష్కరించి ప్రమాదాలు జరగకుండా చూడాలని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు. సిపిఎం నిర్వహిస్తున్న కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రజానీకం ఎక్కువ సంఖ్యలో హాజరై వారి అభిప్రాయాలను, సమస్యలను తెలియజేసి సిపిఎం నిర్వహించే భవిష్యత్తు పోరాటాల్లో వారి వంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవి నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, నాయకులు చౌగాని వెంకన్న, నాగూర్ హుస్సేన్, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య, శంకర్, రాము, బాలకృష్ణ పాల్గొన్నారు.

# దేశంలో దొంగలు పడ్డారు

**ఓట్లు, సంపద దోచుకుంటున్న పాలకులు**

**ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలి**

**యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**



మిర్యాలగూడ, ఆగస్ట్ 19:-( వార్త మిర్రర్)దేశంలో ఉన్న సంపద కొలగొట్టేందుకు కార్పొరేట్లు, ఓట్లను పాలకులు దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. నల్గొండ జిల్లాలోనీ మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేశ సంపదను కొంతమంది దోచుకుంటున్నారని తమ శాతం పేద ప్రజలకు దక్కాల్సిన సంపద కార్పొరేట్లచేతిలోకి వెళ్ళిపోతుందని విమర్శించారు. వీరికి ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని దీనివల్ల విద్యా వైద్యం రాజకీయం కార్పొరేటీకరుణ అయిపోయిందని ధ్వజమెత్తారు. దేశ ప్రజలకు చెందాల్సిన సంపద ఇష్టం వచ్చినట్టుగా దోపి చేస్తున్నారని పేర్కొన్నారు. దీనికోసం రాజకీయ పార్టీలు అధికారం కోసం పాకలాడుతున్నాయని అధికారం కోసం దేనికైనా దిగజారిపోతున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అధికారం కోసం తప్పుడు మార్గాలలో అధికారాలను చేజిక్కించుకుంటుందని అందులో భాగంగా బీహార్లో తమకు ఓటు వేయని 65 లక్షల ఓటర్ను తొలగించారని తెలిపారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ సమస్యలు ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారిపోయాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోమిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షతను విడాలని కోరారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉందని ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలనీ కోరారు. ఎడమ కాలువ ఆయకట్టులో రైతులు సాగునీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా ఎత్తిపోతలకు నీరు అందకపోవడంతో చివరి భూములకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పటికీ చివరి భూములకు నీరందడం లేదని చెప్పారు. చివరి భూములకు నీరు అందే విధంగా ఎడమకాలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, శశిధర్ రెడ్డి, రేమిడల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, నాయకులు కరీం, నాగేశ్వర రావు నాయక్, రామారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడడం వల్ల భూసారం పెరుగుతుంది



మిర్యాలగూడ ,ఆగస్టు 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఇంచార్జి ఎడిఎ, మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్ మిర్యాలగూడ పరిధిలోని పలు ఎరువుల షాపులను మంగళ వారం సందర్శించి నానో యూరియా వాడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులో భాగంగా ఆయన రైతులతో మాట్లాడుతూ నానో యూరియా రైతులకు అవగాహన కల్పించారు. న్యానో యూరియా వల్ల భూసారం పెరుగుతుంది, నత్రజని వినియోగశాతం అధికంగా ఉంటుందని మొక్క దాన్ని సులభంగా తీసుకొని ఆరోగ్యంగా చీడపీడలకు తట్టుకునే స్వభావం ఉంటుందని, అధిక పిలకలు వచ్చి పైరు ఆరోగ్యంగా ఉంటుందన్నారు. రైతులకు తక్కువ ఖర్చుతో యూరియా సమస్య తీరుతుందని వారు రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరూ గ్రానులర్ రూపంలో ఉన్న యూరియాకు బదులు నానో యూరియా, నానో డీఏపీ వాడుకుంటూ పంట పెట్టుబడి తగ్గించుకోవాలన్నారు. నానో యూరియాను ఇతర పురుగుమందులతో కలిపి పిచికారి చేసుకుంటే అధిక లాభం ఉంటుందని రైతులను కోరారు. కార్యక్రమంలో ఏఈఓలు గోపి, షఫీ, రమేష్, ఆఫ్రిన్, బిందు, రైతులు ఉన్నారు

# జీడిపల్లిలో వైభవంగా గ్రామ దేవతలకు బోనాల సమర్పణ

**భక్తి శ్రద్ధలతో అమ్మకి బోనం సమర్పణ**



కల్వకుర్తి ఆగస్టు 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి, ఈదమ్మ మాత బోనాలు వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలు కన్నుల పండగ జరిగాయి. ఆదివారం తెల్లవారుజామున కోట మైసమ్మ కి గొర్రెను బలిచ్చి బోనాలు ప్రారంభిస్తారు. సోమవారం పోచమ్మ తల్లికి ప్రతి ఆడపడుచు ఇంటి నుంచి బోనాల తో ఊరేగింపుగా అమ్మవారికి సమర్పిస్తారు. అనంతరం మంగళవారం నాడు ఈదమ్మ మాత కి ఆడపడుచులు పట్టు వస్త్రాలు ధరించి బోనం కుండను అందంగా అలంకరించుకొని డీజేలు,డప్పు చప్పులతో ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.ఈ వేడుకల్లో మహిళల పూనకాలు, యువతి,



యువకుల కేరింతలు, డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాలలోని ఎలాంటి అంటి వ్యాధులు రాకుండా ఉండాలనీ విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

**లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్**

**విద్యార్థినిలకు పెన్నులు పంపిణి,**

**పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటిన లయన్స్ సీనియర్ లీడర్లు**






మిర్యాలగూడ ఆగస్టు 19:- (వార్త మిర్రర్) ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో లయన్స్ క్లబ్ మిర్యాలగూడ, వనిత డైమండ్ క్లబ్ లు సంయుక్తంగా ఏర్పాటుచేసిన యువవికాస్ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి అధ్యక్షతన వహించగా డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి పిల్లలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థినిలు విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక రంగాలలో రాణించాలని కోరారు. విద్యార్థినీలకు పెన్నులు, బిస్కెట్లను లయన్ లీడర్ మంగతాయి దాతృత్వం వహించి అందజేశారు. అనంతరం పాఠశాల పరిసరాలలో వన మహోత్సవంలో భాగంగా సీనియర్ లయన్ లీడర్లతో కలిసి డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటడంతో పాటు పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని హనుమాన్ పేట ఎస్సీ గురుకుల బాలుర పాఠశాల, బంగారుగడ్డ జడ్పి ఉన్నత పాఠశాలలో, సంతోష్ నగర్ అభ్యస్ టెక్నో స్కూల్లో యువ వికాస కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్సిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రమేష్, ప్రోగ్రాం చైర్మన్ మాసెట్టి శ్రీనివాస్ డైమండ్, జోన్ చైర్మన్ యనగండ్ల లింగయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిఎం. నాయుడు, కార్యదర్శి కుటల రాంబాబు, వనిత డైమండ్ అధ్యక్షులు స్వప్న, మంగతాయి, సుజాత పాల్గొన్నారు.

# ఫారెస్ట్ భూములకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలని వినతిపత్రం



దేవరకొండ ఆగస్టు 19 వార్తా మిర్రర్ :::నల్గొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంకు మేనేజర్ తుది శ్రామిక్ కు ఫారెస్ట్ భూములకు హక్కు పత్రాలకు పంట రుణాలు ఇవ్వాలని లీడ్ బ్యాంకు మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ గతంలో 2018 సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హక్కు పత్రాలకు పంట రుణాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం వలన అప్పటి ప్రభుత్వం సర్కులర్ లెటర్ నెంబర్ 666 ద్వారా బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగింది ఇప్పుడు బ్యాంకు రుణాలు రైతుల వద్ద చెల్లించుకుని అప్పులు ఇవ్వటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు దేవరకొండ నియోజకవర్గం లో దాదాపు 1500 మంది రైతులు %=ాఖీ=% హక్కు పత్రాలు ఉన్నాయని పంట రుణాలు లేకుండా ఇబ్బంది పడుతున్నారని లీడ్ బ్యాంకు మేనేజర్ దృష్టికి వివరించడం జరిగింది తక్షణమే పై బ్యాంకు అధికారులతో మాట్లాడి ఇప్పటికి బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులకు రుణాలు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కొత్త రుణాలు పై అధికారులతో మాట్లాడుతూ గుణాలు వచ్చే విధంగా చేపడతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మండల నాయకులు మూడవ చంద్రుడు నాయక్ పాల్గొన్నారు.



# ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా బలరాం యాదవ్ చే సన్మాన కార్యక్రమం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ కి చెందిన గణేష్ యాదవ్ ను సన్మానించడం జరిగింది. గత 15 సంవత్సరాలు గా బొటానికల్ గార్డెన్ నుండి చుట్టుపక్కల ప్రాంతాలలో సరైన రోడ్డు సౌకర్యం లేని సమయం నుండి . కొండాపూర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫోటో అంటే ఈ భూ ప్రపంచం పై మనిషి జ్ఞాపకాన్ని రూపాన్ని చూపించేదే ఫోటోగ్రఫీ, ఇలాంటి మంచి వృత్తిని ఎంచుకొని ప్రతి ఒక్కరితో స్నేహ భావంగా మెదిలే గణేష్ ను ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శాలువతో సత్కరించి సన్మానించడం జరిగింది, అనంతరం శ్రీనివాస్, నవీన్ లు కూడా గణేష్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలరామ్ యాదవ్ తో పాటు రమేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, వెంకటేశ్వర్లు, అవదీష్, నారాయణ, జయపాల్ రెడ్డి, అశోక్, సన్నీ యాదవ్, వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 19 : మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం బాచుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఎగిరి శెట్టి నరేష్ జన్మదిన సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిసి దీవెనలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాలువాతో సత్కరించి, స్వీట్లు అందజేస్తూ నరేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.



# భవిత కేంద్రంలో వైకల్యాల పరీక్షల అంచనా శిబిరం

మిర్యాలగూడ , ఆగస్టు 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని భవిత కేంద్రంలో వివిధ రకాల వైకల్యాలు కలిగిన18 సంవత్సరాలలోపు వారికి, డివిజన్ స్థాయిలో సహాయ ఉపకరణాలు అందించడానికి వైకల్యం పరీక్షల అంచనా (అసెస్మెంట్) శిబిరం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (ఎఎల్ఐఎంసిఓ, అలింకో)నిర్వహించారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వారికి అలింకా స్వచ్ఛంద సంస్థ డాక్టర్స్ పరీక్షలు నిర్వహించారు. అలాగే వీరికి సహాయ ఉపకరణాలకొరకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో 74 మంది వివిధ వైకల్యాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వైకల్య పరీక్షలు నిర్వహించి ఎవరికీ ఏ ఉపకరణం ఇవ్వాలో మరో శిబిరం నిర్వహించి పంపిణి చేస్తారని సిఎంఓ కత్తుల రవీందర్, స్పెషల్ ఆఫీసర్ ఎడిఎహెచ్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంఈఓ లావూరి బాలునాయక్, డాక్టర్ ప్రియా తెలిపారు. శిబిరంలో వివిధ మండలాల ఐఇఆర్పీలు పాల్గొన్నారు

# ఓయూ స్నాతకోత్సవంలో పీహెచ్డీ పట్టాను అందుకున్న వికలాంగుల సంక్షేమ శాఖ హెల్త్ పర్సన్ శైలజ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19... వికలాంగుల సంక్షేమ శాఖలో మాట్రోన్ ఐసీ, హెల్త్ పర్సన్గా సేవలు అందిస్తున్న వరంగల్ జిల్లా హన్మకొండకు చెందిన డి.శైలజ మంగళవారం జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ చేతుల మీదుగా పిహెచ్డి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈమె "ఏ స్టడీ ఆఫ్ టీచింగ్ ఇంగ్లీష్ యాజ్ ఏ సెకండ్ లాంగ్వేజ్ డిఫరెంట్ ఏ బుల్డ్ స్టూడెంట్స్ రోల్ ఆఫ్ ఐ సి టి అనే అంశంపై పూర్తి చేశారు.




# విద్యార్థులకు షీ టీం గురించి అవగాహన కల్పించారు

మిర్యాలగూడ , ఆగస్టు 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణ అభ్యాస్ స్కూల్లో షీ టీం మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం పని చేసే విధానం, మహిళలు, విద్యార్థులు, యువతులు ఇంటబైటా ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎలా సహాయం పొందాలనే, ఎమర్జెన్సీలో 100 కాల్ ఎలా యూజ్ చేయాలి ఆన్లైన్ ఫ్రాడ్స్ గేమ్స్ యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో నడుచుటకు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా, మైనర్లు డ్రైవింగ్ జోలికి వెళ్లకుండా మొదలు అనేక అంశాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఎన్.ప్రభాకర్, హెచ్ జిరవీందర్ పాల్గొన్నారు.

# కొండ భీమనపల్లి గ్రామంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

### గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ ఆగష్టు 19 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామంలో "జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్" కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామంలో 50.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే బాలు నాయక్ ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది.సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు తెలిపారు.గ్రామాల్లో ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.సీసీ రోడ్ల డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.గ్రామంలో ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనమని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

## స్థల దాతను సన్మానించిన ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్

దేవరకొండ ఆగష్టు 19 వార్త మిర్రర్::సమాజానికి ఎనలేని సేవలు అందిస్తూ వృత్తిని నమ్ముకొని కష్టనష్టాలకు ఓర్చి జీవితాలను కొనసాగిస్తున్న ఫోటోగ్రాఫర్స్ సేవలు వెలకట్టలేని బిజెపి నాయకుడు కడారి అంజయ్య యాదవ్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రాణాలను ప్రాణంగా పెట్టి ఫోటోలు వీడియోలు తీయడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. తాను అనేక సంస్థలకు కుల సంఘాలకు స్థలాన్ని ఉచితంగా అందించాలని ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ యొక్క ఐక్యతను అభినందిస్తూ తన కొంత స్థలాన్ని ఉచితంగా అందజేశానని తెలిపారు. తన స్థలం ద్వారా అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణం అవుతే తాను మొదటగా సంతోషించేది నేనేనని తెలిపారు. ఈ సందర్భంగా దాత కడారి అంజయ్య యాదవ్ను యూనియన్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు ఫోటో వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగ లో పాల్గొన్న డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



పీ.ఏ పల్లి ఆగష్టు 19 వార్త మిర్రర్ :బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు చాటి చెప్పే పండుగలలో తీజ్ పండుగ ముఖ్యమైనదని టీపీసీసీ సభ్యులు, పీఏసీఎస్ ఛైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు.పీఏ పల్లి మండల పరిధిలో పాలపాటి తండా గ్రామం లో తీజ్ పండుగ కు టిపిసిసి సభ్యులు, పీఏసీఎస్ ఛైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలతో పాటు తండా వాసులతో కలిసి తీజ్ పండుగ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీజ్ పండుగ బంజారాల సాంస్కృతిని వారి జీవన విధానాన్ని వారి సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేసే పండుగని వారన్నారు. తరతరాల నుండి వారసత్వంగా వస్తున్న బంజారా సంస్కృతిని సాంప్రదాయాలకు నిదర్శనమే తీజ్ పండుగని వారు తెలియజేశారు. తండాలలో బాగా వర్షాలు కురవాలని ప్రతి తండాలో ప్రకృతి పచ్చదనంతో కళకళలాడుతూ ఉండాలని ఎల్లప్పుడూ హరితభరితంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ తీజ్ పండుగను జరుపుకుంటారని వారు అన్నారు. అనంతరం తండాలోని పెద్దలు నాయకులు వారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వారితో తండా వాసులు యువజన కాంగ్రెస్ నాయకులు రమా శ్రీకాంత్ నాయక్, జైపాల్ నాయక్, మరియు పీఏ పల్లి మండల సోషల్ మీడియా అధ్యక్షులు రాము నాయక్,అప్ల నాయక్,అజయ్ రాథోడ్, తదితర గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## హామీలు నెరవేర్చకుండా ఓయూకు వస్తే రేవంత్ రెడ్డి ని అడ్డుకుంటాం: నల్గొండ అంజి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19... విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉస్మానియా యూనివర్సిటీకి వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడ్డుకుంటామని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తూ ఏ ముఖం పెట్టుకుని వర్సిటీకి వస్తాడని ప్రశ్నించారు. ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా పేద విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా, సమస్యలను పరిష్కరించకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇరవై నెలల పాలనలో కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా నియమించలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులను రాజకీయాలకు వాడుకుని నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాహుల్గాంధీని సిటీ లైబ్రెరీకి తీసుకురావడంతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అట్టహాసంగా ప్రకటించి, ఆచరణలో మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్లు విడుదల చేసి, పరీక్షలు నిర్వహించిన వారికి ఆర్డర్ కాపీలు అందజేసి తమ ఖాతాలో వేసుకోవడం రేవంత్ రెడ్డి కే చెల్లిందని దుయ్యబట్టారు. గతంలో ఓయూ విద్యార్థులను బీరు, బిర్యానీ బ్యాచ్ అంటూ అవమానించిన రేవంత్ స్వార్థ రాజకీయాల కోసం ఓయూను వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వర్సిటీ సమస్యలు పరిష్కరించిన తరువాతే ఓయూ గడ్డపై కాలుమోపాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఎంతమంది పోలీసు బందోబస్తు మధ్య వచ్చినా విద్యార్థుల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు.

# పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు

### నాలుగు వంతెనల నిర్మాణం...నాకు సంతృప్తినిచ్చింది

### బోర్నపల్లి, కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించ మాజీ మంత్రి జీవన్ రెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 18రామగుండం ఎరువుల కర్మాగారంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావలసి ఉండగా కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావడంతో యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్రందే బాధ్యత అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాయికల్ మండలంలోని బోర్నపల్లి బ్రిడ్జి వద్ద గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంతాలను మంగళవారం పరిశీలించి ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కార్మాగారం నుండి ఉత్పత్తి అయ్యే యూరియా 90% తెలంగాణ రైతాంగానికి కేటాయించకపోవడం కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీల బాధ్యత రాహిత్యమని మండిపడ్డారు. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల మధ్య వాణిజ్య వ్యాపార, రవాణా సౌకర్యార్థం కడెం, రాయికల్ మండలాల మధ్యలో బోర్నపల్లి బ్రిడ్జి, కమ్మనూరు, కలమడుగు మధ్య బ్రిడ్జి నిర్మాణం, మల్లాపూర్ మండల%శీ% బాదనకుర్తి బ్రిడ్జి, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం గుమ్మిరియాల గోదావరి నదిపై ఈ నాలుగు వంతెనల నిర్మాణంలో నాకు భాగస్వామ్యం ఉండడం నా జీవితంలో అత్యంత తృప్తినిచ్చిన అంశమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి, కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహెూన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, కోడిపెల్లి ఆంజనేయులు, తలారి రాజేష్, పొన్నం శ్రీకాంత్, చింతల పెల్లి గంగారెడ్డి, బత్తిని నాగరాజు, నరసింహారెడ్డి, ఏలేటి రాజేందర్, రాజీవ్, జలపతి రెడ్డి, ఉప్పు లక్ష్మణ్, రాజారెడ్డి, మసుద్, శివ, రాజేష్, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ స్నాతకోత్సవంలో పీహెచ్డీ పట్టాలు అందుకున్న అన్నదమ్ములు.

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19 ....ఓయూ క్యాంపస్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన ఓయూ 84వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు పిహెచ్డి డాక్టరేట్ పట్టాలను అందుకున్నారు. నల్గొండ జిల్లా, దేవరకొండ మండలం, ముదిగొండ గ్రామానికి చెందిన నర్సింహ, రుక్మిణి దంపతులది వ్యవసాయ కుటుంబం. వారి ఇద్దరు కుమారులు నేనావత్ దశరథ్. ఇంజనీరింగ్ ఈసీఈ లో, నేనావత్ చందర్ సీఎస్ఈలో చేసిన పీహెచ్డీ పరిశోధనలు పూర్తి చేశారు ఎందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ వారికి డాక్టర్ రేట్లు ప్రకటించింది మంగళవారం జరిగిన స్నాతకు ఉత్సవ కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ నారాయణ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఈ ఇద్దరు సోదరులు పిహెచ్డి డాక్టరేట్ పట్టాలను అందుకుని, అందరిలో ఆకర్షణగా నిలిచారు. ప్రస్తుతం అన్నదమ్ముళ్లు ఇద్దరూ హైదరాబాద్ లోని ప్రవేటు కాలేజీల్లో అధ్యాపకులుగా పని చేస్తున్నారు.

# పండుగ వాతావరణం లో ఉస్మానియా విశ్వవిద్యాలయ 84వ స్నాతకోత్సవం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19.... 2022 %-% 2023 విద్యాసంవత్సరానికి 58 బంగారు పతకాలు, 2023%-%2024 విద్యా సంవత్సరానికి 63 బంగారు పతకాలు మొత్తం 121 బంగారు పతకాలను విద్యార్థులు... ఓయూ ఛాన్స్ లర్, గవర్నర్, జిష్ణుదేవ్ వర్మ, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ నారాయణన్, ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం చేతుల మీదుగా అందుకున్నారు. ఆయా విభాగాల్లో పీహెచ్డీ పూర్తి చేసిన 1261 మంది పరిశోధకులు పట్టాలు అందుకున్నారు. భారత అంతరిక్ష పరిశోధనలో కీలక భూమిక పోషిస్తున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ కు గౌరవ ఛాన్స్ లర్, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉస్మానియా విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ (డాక్టరేట్ ఆఫ్ సైన్స్) అందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అతిపెద్ద సమావేశ మందిరం ఠాగూర్ ఆడిటోరియం రికార్డు స్థాయి పీహెచ్డీ డిగ్రీల ప్రధానోత్సవానికి సాక్ష్యంగా నిలిచింది.108 ఏళ్ల చారిత్రక నేపథ్యం కలిగిన ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ స్వీకరించటం అత్యంత గౌరవంగా భావిస్తున్నట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ అన్నారు. కిక్కిరిసిన విద్యార్థుల మధ్య ఆయన తన బాల్య స్మృతులు మొదలు తాను ఎదిగిన విధానం, అంతరిక్ష పరిశోధనలో ఇస్రో సాధించిన విజయాలను డాక్టర్ నారాయణన్ వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ మొత్తం ఇస్రోలో పనిచేస్తున్న 20 వేల మంది కృషి ఫలితమని... ఇందుకు ప్రతి ఒక్కరికి సవినయంగా కృతజ్ఞతలు తెలిపారు. పీహేచ్డీ పట్టాలు, బంగారు పతకాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రుల త్యాగాలు, శ్రమ, పట్టుదలకు నమస్కరించారు. పట్టాలతో విద్య ఆగిపోవద్దని ఆకాంక్షించిన నారాయణన్... నిరంతర పరిశోధనలు, అధ్యయనంతోనే ఎంచుకున్న వృత్తుల్లో ఉన్నత అవకాశాలు సాధ్యమని పిలుపునిచ్చారు. భారత అంతరిక్ష పరిశోధనలో మైలురాళ్లను తనదైన శైలిలో వివరిస్తూ... విద్యార్థుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. ప్రస్తుతం ఇస్రో విజయాల ముందు ప్రపంచం నివ్వెరపోతోందని... ఇందుకు ఇటీవలి విజయాలే సాక్ష్యమని అన్నారు. ఒకే రాకెట్ ద్వారా 106 శాటిలైట్లను పంపిన ఘనత సహా ఇస్రో సాధించిన ప్రతి విజయం వెనుక బృందస్ఫూర్తి ఉందని గుర్తు చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఫౌండర్ నిజాం ఉన్నత ఆశయాన్ని గుర్తు చేసిన ఇస్రో ఛైర్మన్... ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల త్యాగాలతో ఉన్నత చదవులు చదివిన విద్యార్థులు తిరిగి సమాజాభివృద్ధి, తోటివారికి చేయుతనిచ్చే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాన మంత్రి నాయకత్వంలో ఇస్రో సంచనల విజయాలు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సింధూర్ ఆపరేషన్ లో దేశ సైనిక అవసరాలకు అవసరమైన ఖచ్చితత్వమైన సమాచారాన్ని ఇస్రో అందించిందని అన్నారు. టీమ్ వర్క్ తో ఏదైనా సాధ్యమేనని... .. ఉస్మానియన్లు సాధిస్తున్న విజయాలనూ ఆయన అభినందించారు .ఓయూ ఛాన్స్ లర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.... ఉస్మానియా విశ్వవిద్యా లయాన్ని విజ్ఞానం, పరిశోధనలు సహా విభిన్న రంగాల్లో నైపుణ్యాలకు నెలవుగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఓయూ అలుమ్నీఅత్యంత ధృఢంగా ఉందని... విస్తృత ప్రపంచంలో ఉస్మానియన్లుగా ప్రస్తుతం టార్చ్ బేరర్లుగా ఉన్నారని ప్రశంసించారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నినదిస్తే.... ప్రస్తుత మన ప్రియతమ ప్రధానమంత్రి జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ తో ముందుకు సాగుతున్నారని అన్నారు. పట్టాలు పెందుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిష్ణుదేవ్ వర్మ.... భవిష్యత్తులో ఎంచుకున్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. స్నాతకోత్సవం ప్రారంభం కాగానో ఉస్మానియా విశ్వవిద్యాలయ నివేదికను ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ప్రవేశపెట్టారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సాధించిన ర్యాంకింగ్, ఇతర ప్రగతి విశేషాలను వివరించారు. న్యాక్ %ూ%ం గ్రేడ్ గుర్తింపు, ఎన్ఐఆర్ఎఫ్ 2024 ర్యాంకింగ్ ఓయూకు దక్కిన గౌరవాన్ని వివరించారు. 2025 లో %ఖూ% దక్షిణ ఆసియాలో 131 ర్యాంకు దక్కించుకున్నామని నొక్కి చెప్పారు. ఇటీవలే "ప్రతిష్టాత్మక %ూజజు% అవార్డు 2025" సాధించామని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అత్యత్తుమ ర్యాంకులు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. దివంగత ప్రధానమంత్రి పీవీ నరసింహ్మారావు మొదలు, అడోబ్ సీఈఓ శంతను నారాయణన్ వరకు ఎంతో మంది ప్రముఖులు, ఆయా విభాగాల్లో దేశానికి, ప్రపంచానికి నాయకత్వాన్ని ఉస్మానియా అందించిన విషయాన్ని ప్రొఫెసర్ కుమార్ గుర్తు చేశారు. ప్రస్తుతం ఓయూలో చదువుతున్న విద్యార్థుల్లో 64శాతం విద్యార్థినులు ఉన్నరని... ఇది మహిళా సాధికారతకు సూచికగా అభివర్ణించారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్ర విశ్వవిద్యాలయం స్వదేశీ పరిజ్ఞానంతో సెమి కండక్టర్ చిప్ అభివృద్ధి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం సత్తా చాటిందని అన్నారు. ఓయూలో ఉన్న ఆయా విభాగాల పురోగతి, ప్రగతి, నూతన ఆవిష్కరణలను ప్రొఫెసర్ మొలగరం వివరించారు. పట్టాలు పొందిన విద్యార్థులు విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా తమ ప్రాంతానికి, దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో 84వ స్నాతకోత్సవం మైలురాయిగా నిలిచింది. 108 ఏళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో మొట్ట మొదటి సారిగా గౌరవ కులపతి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పేరుతో గిరిజన విద్యార్థుల కోసం ప్రవేశ పెట్టిన ఆంగ్లంలో అత్యుత్తమ పీహెచ్డీ డిగ్రీని డాక్టర్ కొర్ర పాలెంకో కు అందజేసారు. గిరిజన విద్యార్థులను ప్రోత్సహించే సదుద్దేశంతో మన రాష్ట్ర గవర్నర్ ఈ బంగారు పతకాన్ని ప్రవేశపెట్టారు. ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వంలో కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ గా తమ విశిష్ట సేవలందిస్తున్న దేవసేన తన తండ్రి ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి స్మారక బంగారు పతకాన్ని ఎంబీఏ ఫైనాన్స్ లో డాక్టర్ చిన్నారికి అందజేశారు. ఫొటోలు, సెల్ఫీలతో పట్టాలు పొందిన విద్యార్థులు ఠాగూర్ ఆడిటోరియం, ఆర్ట్స్ కళాశాల ముందు సందడి చేశారు. స్నాతకోత్సవంలో కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ దేవసేన, రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్, పన్నెండు ప్యాకల్టీల డీన్లు వేదికపై ఆసీనులయ్యారు.



## ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీలో నాలుగు బంగారు పతకాలు... అందుకున్న దబ్బీకర్ శిరోలి.

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19... అనుకుంటే కానిది ఏమున్నది.. అన్న నానుడికి ఇదే సాక్ష్యం. ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ లో దబెకర్ షిరోలి విద్యార్థిని ఒకేసారి 4 గోల్డ్ మెడల్స్ సాధించింది. ఈ మేరకు మంగళవారం జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వకేషన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మెన్ నారాయనన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా ఈ గోల్డ్ మెడల్స్ ఆమె అందుకుందిశిరోలి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మె ఎస్సీ డి.ఆనంద్ కుమార్ కూతరు.